తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం 7 మే 2024 | పేజీలు : 08
Follow :




# మతపరమైన రిజర్వేషన్లు దేశానికి మంచిది కాదు

- భూములను కాపాడుకోవడానికి కాంగ్రెస్‌లోకి రంజిత్ రెడ్డి
- బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- కొండా విశ్వేశ్వర్ రెడ్డి కే తమ మద్దతు
- తెలంగాణ ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ మజ్దూర్ మహా సంఘ్

**శంషాబాద్, మే 6 (జనంసాక్షి ) :**
రాజేంద్ర నగర్ నియోజకవర్గంలో శంషాబాద్ లోని ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ప్రవేట్ ట్రాన్స్ పోర్ట్ మజ్దూర్ మహా సంఘ్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు, భవన నిర్మాణ కార్మికుల ఆత్మీయ సమ్మేళనంలో చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్మికుల పక్షపాతి అన్నారు. ముద్ర లోన్లు ఆటోడ్రైవర్లు కు భవన నిర్మాణ కార్మికులకు అందేలా ప్రయత్నం చేస్తానన్నారు. బిజెపి చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కే తమ మద్దతు అంటూ భవన ➤ మిగతా 2లో..

## మోదీ నాయకత్వంలో సంపూర్ణ సమాజం నిర్మాణం

- హనుమాన్ దేవాలయాలలో ప్రత్యేక పూజలు
- రోడ్ షో విజయవంతం పై సంతోషం వ్యక్తం
- బాజాపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్



**తాండూరు మే 6 (జనంసాక్షి) :**
నరేంద్ర మోడీ నాయకత్వంలో సంపూర్ణ సమాజం నిర్మాణమవుతుందని బాజాపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్ పేర్కొన్నారు.తాండూర్ పట్టణం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రాజాసింగ్ పర్యటన, బైకు ర్యాలీ, రోడ్ షో విజయ వంతం కావడం పట్ల పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం తాండూరు పట్టణం రైల్వే స్టేషన్ హనుమాన్ దేవాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్, పార్టీ నేతలు పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ దేశాభివృద్ధి కోసం ప్రధాని మోడి సైనికుడిలా కృషి చేస్తున్నారని తెలిపారు. మోడి నాయకత్వంలో సంపూర్ణ సమాజం నిర్మాణమవుతుందని అభిప్రాయ వ్యక్తం చేశారు. తాండూరు పట్టణంలో జరిగిన ర్యాలీ, రోడ్ షోతో భారతీయ జనతా పార్టీలో నూతన ఉత్సాహం నెలకొంది అన్నారు. చేవేళ్ల ➤ మిగతా 2లో..



## మందకృష్ణ మాదిగ భారీ బహిరంగ సభకు ఏర్పాట్ల పరిశీలన

**రాజేంద్రనగర్, మే6 (జనం సాక్షి) :**
మంగళవారం సాయంత్రం గం.6లకురాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ మైదానం లో మాదిగ రిజర్వేషన్ రాష్ట్ర పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ భారీ బహిరంగ సభ కు ఏర్పాట్లు పరిశీలిస్తున్న జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్, చేవెళ్ళ పార్లమెంట్ కన్వీనర్ న్. మల్లా రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పి. మల్లేష్ యాదవ్, డివిజన్ బిజెపి అధ్యక్షుడు జి. బాబురావు, డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు టి. మల్లేష్, ప్రధాన కార్యదర్శి ఇ.వేణుగోపాల్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మద్దిలేటి మాదిగ, రావుగల్ల బాబు, మాదిగ ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు పి. నర్సింహ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎంఎస్పి, జిల్లా వర్కింగ్ అధ్యక్షులు కె. శంకర్ రావు మాదిగ, ఎం. రత్నం పాల్గొన్నారు.









## ఎమ్మెల్యే కారు..బైకు ఢీ

### ఒకరు మృతి, మరొకరు పరిస్థితి విషమం

**కడ్తాల్/తలకొండపల్లి మే 06(జనం సాక్షి):**
తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామ శివారులో గల రామసిపల్లి మైసమ్మ దేవాలయ సమీపంలో మిడ్జిల్ రహదారి పై కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కారు,కు మిడ్జిల్ నుంచి వస్తున్న బైకు ఎదురుగా వచ్చి ఢీకొనడం జరిగింది.ఈ ప్రమాదంలో వెంకటాపూర్ గ్రామానికి చెందిన పబ్బతి నరేష్,వయసు 25 సంవత్సరాల యువకుడు అక్కడికక్కడే మృతిచెందగా,బైరపాక పరుశరాములు పరిస్థితి విషమంగా ఉండడంతో అంబులెన్స్ ద్వారా కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఎమ్మెల్యే కారు బెలూన్స్ ఓపెన్ కావడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డారు.గాయపడ్డ వారిని ఆసుపత్రికి ఎమ్మెల్యే తరలించారు.తీవ్ర గాయాల పాలైన బైరపాక పరశురాముల,కు మెరుగైన వైద్యం కొరకు వెల్దండ మండల పరిధిలోని యేన్నం ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందిస్తున్నారు.

# పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలి

- **కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి**



ఎల్బీనగర్, మే 6 (జనం సాక్షి)
మల్కాజ్గిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కర్మన్ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి కోరారు. చంపాపేట డివిజన్ పరిధిలోని శిఖర ఎంక్లేవ్ పవన్ పూరి కాలనీ, తదితర కాలనీలలో కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మన్ రఘుమారెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి, నాయకులు ఓరుగంటి వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరినట్లు తెలిపారు. బిజెపి బీఆర్ఎస్ పార్టీలు ఉనికిని కాపాడుకోవడం కోసం కాంగ్రెస్ పై ఆరోపణలు చేస్తుందని తెలిపారు. మల్కాజిగిరి నియోజకవర్గం లో భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అన్నారు. ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారంటీలు అమలు చేశారని ఆయన పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త డివిజన్ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ గత పది సంవత్సరాలుగా బిజెపి బి ఆర్ ఎస్ పార్టీలు చేసిన ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే విధంగా కృషి చేయాలన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితేనే అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం సిలిండర్ ఒక వెయ్యి రూపాయలకు పెంచిందని పెట్రోల్ నూట పది రూపాయలు డీజిల్ వంద రూపాయలు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు

# బూర నర్సయ్య గౌడ్‌పై భూకబ్జా ఆరోపణలు



**ఇబ్రహీంపట్నం, మే 06(జనం సాక్షి )**
తమ ప్లాట్ల ను కబ్జా చేసి,స్వాతంత్ర సమర యోధుల కి చెందిన భూమికి ఎన్ వో సి తెప్పించి అట్టి భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్మేసి కోట్ల రూపాయలు గడించిన భూ బకాసురుడు భువనగిరి బీజేపీ ఎంపి అభ్యర్థి బూర నర్సయ్య పై ఆగ్రహం వ్యక్తం చేసిన భూ బాధితులు.
,అబ్దుల్లాపూర్ మెట్ రెవెన్యూ పరిధి లోని పసుమాముల గ్రామంలోని సర్వే నంబర్ 106/2 లో వీరమోచనేని నారాయణ రావు కి ప్రభుత్వం స్వాతంత్ర సమరయోధుల క్రింద 7 ఎకరాలు కేటాయించగ అట్టి భూమి పై కన్ను పడ్డ బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గారు స్థానిక ఏం ఆర్ వో ని అట్టి భూమిని అమ్మడం కొసం ఎన్వోసి కావాలని అడిగితే ఇవ్వడం కుదరదు అని అప్పటి ఎమ్ ఆర్ వో వెంకట్ రెడ్డి జీవో ఇచ్చి తేల్చి చెప్పడం జరిగింది.అయితే అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వ పెద్దల అండ దండతో బి ఆర్ ఎస్ లో ఉన్న బూర నర్సయ్య గౌడ అప్పటి జిల్లా కలెక్టర్ అమయ్ కుమార్ కి అప్పటి ప్రభుత్వ పెద్దల తో చెప్పించుకుని ఎన్ వో సి ఇప్పించుకున్నాడు..భూ యజమానుల పేరుతో ఎన్ వో సి తెప్పించుకుని కోట్ల రూపాయలకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్ముకున్నాడు..అప్పటి రెవెన్యూ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కుంటున్న సోమేష్ కుమార్ సహాయంతో ధరణి లో ఎక్కించుకున్ని హెచ్ఎండిఏ లో అవినీతి తిమిగలం శివబాలకృష్ణ తో ఉన్న పరిచయం తో అనుమతి కూడ తెచ్చుకున్నాడు అయితే సర్వే నంబర్ 106/2 లో ఉన్న 7 ఎకరాల భూమిని ఆనుకుని ఉన్న సర్వే నంబర్ 87,88 లో ఉన్న 24 ప్లాట్లను తన భూమి లోకి మార్చుకొని ప్లాట్లను కబ్జా చేసి రియల్ వ్యాపారులకు అమ్మడం జరిగింది..ప్లాట్ల యజమానులు పెద్ద ఎత్తున్న అందోళన చేసి స్థానిక లో పిర్యాదు చేసిన అప్పటి పార్టీ లో ఉన్న బూర నర్సయ్య గౌడ్ పలుకుబడితో పిర్యాదును పోలీసులు పక్కన పెట్టారు. అయితే ప్లాట్ల యజమానులు హై కోర్ట్ లో బూర నర్సయ్య గౌడ్ పై కేసు వేయడం జరిగింది..కోర్ట్ కేసు నమోదు చేయగా వెంటనే బూర నర్సయ్య గౌడ్ ప్లాట్ల యజమానులను పిలిచి ప్లాట్లు ఇస్తాను అని వ్రాసి ఇవ్వడం జరిగింది..ప్లాట్ల యజమానులు ఎన్ని సార్లు బూర నర్సయ్య గౌడ్ వద్ద కి వెళ్లి మొత్తుకున్నా సరియైన సమాధానం ఇవ్వడం లేదని వాపోయారు..తమ ప్లాట్లను ఇవ్వకుండా మోసం చేసిన బూర నర్సయ్య గౌడ్ ప్రజలను కూడ మోసం చేస్తాడని..తమకు తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు

# మతపరమైన రిజర్వేషన్లు దేశానికి మంచిది కాదు



నిర్మాణ కార్మికులు తెలిపారు. గత 60 సంవత్సరాలుగా దేశాన్ని దోచుకున్నది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఎంపీ గా ఐదు సంవత్సరాలు కొనసాగిన రంజిత్ రెడ్డి కోళ్ల దాన స్కామ్ చేశారు. కోడిగుడ్ల స్కాం చేశారు, దేవాలయ భూములను ఆక్రమించి అపార్ట్మెంట్లు కడుతున్నా రని ఎదవ చేశారు. అవినీతిపరుడైన రంజిత్ రెడ్డి కావాలా మచ్చలేని నాయకునిగా పేరున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి కావాలా చేవెళ్ల ప్రజల ఆలోచించాలని కోరారు. అధికారంలో వచ్చి నాలుగు నెలలు పూర్తయిన రైతు రుణమాఫీ, పెంచిన రైతుబంధు, ఆసరా పింఛన్లు, 500 కే గ్యాస్ సిలిండర్లు, మహాలక్ష్మి పథకం ద్వారా అత్తా కోడలకు 2500, రూపాయలు, ఇలాంటి ఎన్ని హామీలను గాలికి వదిలేసి ఎన్నికల కోసం గ్యారెంటీ ల పేరుతో మరోసారి తెలంగాణ వంచించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం చేసిన అప్పులకు ఇంట్రెస్ట్ కట్టాలంటే మోడీ వైపు చూడాలన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి రుణాలు ఇచ్చి ఆదుకున్నది మోడీ ప్రభుత్వమే అన్నారు. ఉచిత బస్సులతో ఆటో డ్రైవర్ల కుటుంబాలను రోడ్డున పడేశారన్నారు. గ్యారెంటీ ల పేరుతో బురిడీ కొట్టించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చీ కొట్టే రోజు రాబోతుందన్నారు. 13వ తారీఖున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమికొట్టే రోజు వచ్చిందన్నారు. ఆటో డ్రైవర్లకు భవన నిర్మాణ కార్మికులకు కావలసిన సాయం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి అందించే ప్రయత్నం చేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ కార్డులతో ఐదు లక్షల రూపాయల వైద్యం కార్పొరేట్ ఆసుపత్రిలో ఉచితంగా అందిస్తున్నామన్నారు. మతపరమైన రిజర్వేషన్లకు బిజెపి ప్రభుత్వం వ్యతిరేకిస్తామన్నారు.
బీసీ,ఎస్టీ,ఎస్సీ రిజర్వేషన్లను కొనసాగిస్తామన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని యూనియన్ నాయకులకు కార్మికుల కు బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ-శ్రమ్ కార్డుల ద్వారా కార్మికులకు ప్రమాద బీమా కల్పించిన గొప్ప నేత, కార్మిక పక్షపాతి మన మోడీ అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దివాలా విధానాలతో అసంఘటిత కార్మికులను, ఆటోడ్రైవర్లను, చేనేత కార్మికులను ఆత్మహత్యల వైపు పురుకొలుపుతుందిని విమర్శించారు. తెలంగాణ ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ మజ్దూర్ సంఘ్ నాయకులు కార్మికులు విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తామన్నారు. అనంతరం యూనియన్ నాయకులు బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ అధ్యక్షులు నందకిషోర్ గుప్తా, భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ ప్రధాన కార్య దర్శి రవి శంకర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు సైబుద్దిన్, హబీబ్, పెంటయ్య గౌడ్, జంగయ్య, వీరస్వామి, పలువులు కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## మోదీ నాయకత్వంలో సంపూర్ణ సమాజం నిర్మాణం

పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి భారీ మెజార్టీతో గెలుపు ఖాయమన్నారు. బీజేపీ దేశంలో దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి దేవాలయ భూమినే కూల్చివేశారని ఆరోపణలు రావడం శోచనీయమన్నారు.దేశంలో, చేవేళ్లలో బీజేపీ గెలుపు యజ్ఞాన్ని అందరు బాధ్యతగా పూర్తి చేయాలన్నారు. పార్టీ గెలుపు కోసం నేడు బూతు స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు హనుమాన్ దేవాలయాల్లో 5 టెంకాయలు కొట్టి, పూజలు చేసి మొక్కులు పూర్తి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం, కొండవిశ్వేశ్వర్ రెడ్డి పీఏ వేముల విక్రమ్, మాజీ పట్టణ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, జిల్లా అధికార ప్రతినిధి జుంటుపల్లి వెంకట్ , ఫ్లోర్ లీడర్ అంతారం లలిత, కౌన్సిలర్ సాహు శ్రీలత, మల్లప్ప, స్టేట్ కౌన్సిల్ మెంబర్ మల్లేశ్ యాదవ్, నాయకులు శేఖాపురం ఆంజనేయులు, మంతటి రాజు, జగదీష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొండ విశ్వేశ్వర్ రెడ్డి విజయాన్ని అడ్డుకునే శక్తి ఏ పార్టీకి లేదు

**రాజ్యసభ సభ్యులు నారాయణరావు**



**వికారాబాద్ రూరల్ మే 6( జనం సాక్షి):**
చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి విజయాన్ని ఆపే శక్తి ఏ రాజకీయ పార్టీలకు లేదని రాజ్యసభ సభ్యుడు నారాయణరావు పేర్కొన్నారు సోమవారం వికారాబాద్ నియోజకవర్గంలోని బంటు వారం గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ కాంగ్రెస్ పార్టీలోకి చెందిన నాయకులు వికారాబాద్ బిజెపి కోఆర్డినేటర్ వడ్ల నం0 దు సమాజంలో భారతీయ జనతా పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు బిజెపిపై ఆదరణ పెరుగుతుందని ఆచరణ చూసి ఇతర పార్టీల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని ఆయన అన్నారు రాజస్థాన్ ఎమ్మెల్యే చరణ్ సింగ్ మాట్లాడుతూ కేంద్రంలో మరోసారి మోడీ ప్రధానమంత్రి కావడం ఖాయం ఆయన జోష్యం చెప్పారువికారాబాద్ నియోజకవర్గం బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు ఫౌండేషన్ చైర్మన్ వడ్లనందు ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు నారాయణరావు పచారియ, రాజస్థాన్ ఎమ్మెల్యే చరణ్ సింగ్ పురోహిత్, జిల్లా పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు కొండా విశ్వజిత్ రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో చేరిన మద్వాపూర్ తాజా మాజీ సర్పంచ్ గోవింద్ రెడ్డి, బంట్వారం మండల ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షులు ప్రశాంతి శరణరెడ్డి, మర్పల్లి ఏఎంసి డైరెక్టర్ బోపునారం నర్సింలు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు వెంకటేశం గౌడ్, మండల అధ్యక్షులు మహేష్ యాదవ్, సుదర్శన్ రెడ్డి, బీజేవైఎం కో కన్వీనర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అష్టలక్ష్మి దేవాలయం బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి:

**అష్టలక్ష్మి దేవాలయ చైర్మన్ సోమ సురేష్.**

**ఈ నెల9 వ తేది నుండి 15 తేది వరకు బ్రహ్మోత్సవాలు**



**మహేశ్వరం, మే 6 (జనం సాక్షి)**
ఆర్కే పురం లోని అష్టలక్ష్మీ దేవాలయం 28 వ బ్రహ్మోత్సవాలకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అష్టలక్ష్మి దేవాలయ చైర్మన్ సోమ సురేష్ అన్నారు. సోమవారం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల9 వ తేది నుండి 15 తేది వరకు బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా, తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగే విధంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సరం దాదాపు బ్రహ్మోత్సవాల సమయంలో లక్ష మంది భక్తులు అమ్మవారి దర్శనం చేసుకున్నారని, ఈ బ్రహ్మోత్సవాలకు లక్షకు పైగా భక్తులు వస్తారని అంచనా వేసినట్లు తెలిపారు. సౌకర్యాల విషయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకున్నామని, అన్న ప్రసాదం, మంచినీరు, మజ్జిగ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాదాపు 350 మంది వాలంటీర్లు సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మాడవీధులలో కళాకారుల మధ్య వాహన సేవలు ఉంటాయని అన్నారు. పదవ తేదీన గరుడ ప్రసాదము ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గంప జగన్, కోశాధికారి అయిత అంజయ్య, వైస్ చైర్మన్ నాగమల శ్రవణ్ కుమార్, మాజీ చైర్మన్ మేడం సుధాకర్ గుప్త, బ్రహ్మోత్సవ కన్వినర్ బొగరపు రవీందర్, కమిటీ సభ్యులు చిలుక ఉపేందర్ రెడ్డి, దాచేపల్లి శ్రీనివాస్,గౌరిశెట్టి అరుణ్ కుమార్, కిషన్ గుప్తా పాల్గొన్నారు.

# రత్నం.. నీకు రంజిత్‌రెడ్డిని విమర్శించే అర్హత లేదు

**చేవెళ్ల మే 06 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిపై బిజెపి పార్టీ నేత మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం రెండు రోజుల క్రితం చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేనా భీమ్ భరత్, తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి చేవెళ్ళ పార్టీ కార్యాలయంలో విలేకరుల నిర్వహించారు. భారత రాజ్యాంగం ప్రకారం దేశ పౌరులు ఎక్కడి నుంచైనా పోటీ చేయావచ్చానే విషయాన్ని కేఎస్ రత్నం మర్చిపోయినట్టుండన్నారు. నాగర్‌కర్నూలు పార్లమెంట్ స్థానం నుంచి కేఎస్ రత్నం ఎందుకు పోటీ చేశారని ప్రశ్నించారు. బిజెపిలో ఉన్న రత్నం నరేంద్ర మోడీ గుజరాత్ కు చెందిన వ్యక్తి అని ఆయన వారణాసికి ఆయనకు సంబంధం ఏంటని ప్రశ్నించారు. చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డిని కోడిగుడ్ల వ్యాపారి అనడం పట్ల ఫైర్ అయ్యారు. సేవ చేయడానికి మంచి మనసు ఉండాలని వ్యక్తిగత విమర్శ చేయడం మంచి పద్ధతి కాదని హెచ్చరిస్తూ...గతంలో కేఎస్ రత్నం ఈక్రిసాట్లో ట్రాక్టర్ డ్రైవర్‌గా చేసిన వృత్తిని మర్చిపోయినట్లున్నారన్నారని ఎద్దేవ చేశారు. బిఆర్ఎస్ పార్టీలో రంజిత్ రెడ్డి తో కలిసి పని చేసినప్పుడు ఈ గుడ్ల వ్యాపారి అని తెలియలేదా... అనిప్రెస్ మీట్‌లో అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాదిగలకు అన్యాయం చేస్తుందని, సొంత పార్టీ నేత మోత్కుపల్లి వ్యాఖ్యలను మాదిగ సామాజిక వర్గానికి చెందిన మీరు ఎలా తీసుకుంటారని ప్రశ్నించగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు న్యాయం చేస్తారని నమ్మకం ఉందని భీమ్ భరత్ బదులిచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి గౌరీ సతీష్, పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, ఎంపీటీసీ గుండాల రాములు, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పెంటయ్య గౌడ్, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు పెంటారెడ్డి, ఓబిసి మండల అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, శేఖర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని

# అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

### మాజీ ఎంపిటిసి కొత్త శ్రీనివాస్ గౌడ్

**కీసర, మే 06 (జనంసాక్షి) :** మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎంపిటిసి కొత్త శ్రీనివాస్ గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీ మూడవ వార్డులో మాజీ ఎంపీటీసీ కొత్త శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీ గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,ఆర్ జి కె కాలనీవాసులు పాల్గొన్నారు.

**కౌన్సిలర్ హేమలత శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో..**

దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ జి కె కాలనీ 3 వ వార్డు లో స్థానిక కౌన్సిలర్ కొత్త హేమలత శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో



## తెలంగాణ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ కన్వీనర్‌గా పొన్నం రవీందర్ యాదవ్

**మహేశ్వరం, మే 6 (జనంసాక్షి) :** తెలంగాణ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ కన్వీనర్‌గా మంధనికి చెందిన పొన్నం రవీందర్ యాదవ్‌ని నియమించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు పొన్నం అశోక్ గౌడ్‌కి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకంతో నాకు ఈ పదవి బాధ్యతలు కట్టబెట్టిన నాయకులకు విధేయతతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి అలాగే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేస్తానని తెలిపారు .



# జూన్ 18, 19న సౌత్ ఇండియన్ వెడ్డింగ్ ప్లానర్స్

**హైదరాబాద్, మే 6 (జనంసాక్షి) :** భారత్‌లో అతిపెద్ద ప్రాంతీయ ఈవెంట్స్ ఇండస్ట్రీ అసోసియేషన్ అయిన తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ (టీసీఈఐ) ఆధ్వర్యంలో సౌత్ ఇండియన్ వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ మూడో ఎడిషన్, ఏడో టీసీఈఐ అవార్డుల ఈవెంట్లు జూన్ 18,19వ తేదీలలో హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో నిర్వహిస్తున్నట్లు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ హెడ్ టీజీ శ్రీకాంత్ తెలిపారు. ఈ మేరకు కొండాపూర్‌లోని మాయా కన్వెన్షన్‌లో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ వివాహ పరిశ్రమలోని నిపుణులను ఇది ఒకచోట చేర్చుతుందన్నారు. ఈ ఈవెంట్ ద్వారా వివాహాలకు దక్షిణాది నుంచి ముఖ్యమైన సహకారం, జ్ఞానం, వేదికను అందించడం లక్ష్యమన్నారు



# పలు సమస్యలపై పీఆర్‌ఎసీ కమిటీ చైర్మన్‌కు వినతి


**హైదరాబాద్, మే 6 (జనంసాక్షి) :** టీఎన్జీవోస్ యూనియన్ కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో పిఆర్సి 2023 కమిటీ సభ్యులందరినీ కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మారం జగదీశ్వర్ ముఖ్య అంశాలు తెలియజేశారు. మెడికల్ ఇన్వాల్యుడేషన్‌పై రిటైర్ అయిన ఉద్యోగుల పిల్లలకు కంపెన్సనేట్ అపాయింట్మెంట్‌పై వెంటేనే ఆదేశాలు జారీ చేయాలని, కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీం ఎత్తివేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్‌లో పని చేస్తున్న ఉద్యోగులను వెంటనే రెగ్యులర్యస్ చేయాలని మెరుగైన పిఆర్సి ఇవ్వాలని, హెల్త్ కార్డు అన్ని ప్రైవేట్ ఆసుపత్రిలో వర్తింపజేయాలని పి.ఆర్.సి.కమిటీ చైర్మన్ శివశంకర్‌ని కోరారు. దీనిపై పిఆర్సి కమిటీ సభ్యులు అందరూ సానుకూలంగా స్పందించి అతి త్వరలో ప్రభుత్వ ఉద్యోగులు అన్ని సమస్యలు సానుకూలంగా పరిష్కరించబడతాయని తెలిపారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముజీబ్, కేంద్ర సంఘ నాయకులు కస్తూరి వెంకట్, ముత్యాల సత్యనారాయణ గౌడ్, కొండల్ రెడ్డి మరియు సిటీ యూనియన్ అధ్యక్షులు కే. శ్రీకాంత్ మరియు డ్రైవర్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.



## పేద ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా సేవకుడు

# జీఆర్‌ఆర్‌ను గెలిపించుకుందాం

**చేవెళ్ల, మే 06 (జనంసాక్షి) :** పేద ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా నాయకుడు సేవకుడు గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించుకుందామని చేవెళ్ల పిఎస్ ఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి, మాజి సర్పంచ్ శైలజ రెడ్డి, ఎంపిటిసి మాలతి కృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల మండల పరిధిలోని కేసారం గ్రామంలో ప్రచారం కొనసాగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ కారు గ్యారెంటీల అమలుతో పాటు రాబోయే పంద్రాగస్టు రోజున రైతులకు2 లక్షల మేరకు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చిన విషయాన్ని ప్రజలకు గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, దేశంలో పాలనలో మోడీ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని రైతులకు నల్ల చట్టాలు తెచ్చి నట్టేట ముంచారన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశంలో గ్రామస్థాయిలో మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు సమతా వెంకట్ రెడ్డి, ఎంపిటిసి గుండాల రాములు, మాజీ సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్, వెంకట్ రెడ్డి ఎర్ర మల్లేష్, సిపిఐ జిల్లా నాయకులు అల్లి దేవేందర్, బండారి వెంకటరెడ్డి ఎండి గాయసుద్దిన్, కాంత్ రెడ్డి, శివారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# క్షతగాత్రుని వైద్యం కోసం ఆర్థిక సహాయం

**కడ్తాల్/తలకొండపల్లి మే06(జనంసాక్షి):** కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి వాహనం ఢీకొని తీవ్ర గాయాల పాలై వెల్దండ పరిధిలోని యేన్నం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన బైరపాక పరుశరాములు,ను కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్, వెల్దండ జెడ్పిటిసి విజితా రెడ్డి,లు పరామర్శించారు.తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా క్షతగాత్రునికి మెరుగైన వైద్యం కొరకు తన అనుచరుడైన తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య ద్వారా కుటుంబ సభ్యులు,భార్య పద్మమ్మ,కు మనో ధైర్యాన్ని వ్యక్త పరుస్తూ రూ 50, వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్,బీఆర్ఎస్ ఆమనగల్ మండల నాయకులు వస్పుల సాయిలు,ఇటమోని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాసాని గెలుపుకై కాలే యాదయ్య ప్రచారం

**చేవెళ్ల, మే 06 (జనంసాక్షి) :** చేవెళ్ల మండల గుండాల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపునకు ఎన్నికల ప్రచారంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పార్టీ కార్యకర్తలతో మండలంలోని గుండాల గ్రామంలో ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయకుండా పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలను మళ్లీ మభ్యపెట్టాలని చూస్తున్నారు. గత ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం దేశంలో 2కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని. 50 లక్షల ఉద్యోగాలు కూడా బర్తి చేయలేదు. మళ్లీ ప్రజలోకి వచ్చి ఓటు అడిగే అర్హత బీజేపీ నాయకులు లేదన్నారు. మళ్లీ గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికీ ప్రచారం కొనసాగించారు.





# ప్రజలంతా కొండా వెంటే..

## కొండా సంగీతారెడ్డి

**హైదరాబాద్, 6 మే (జనంసాక్షి) :** చేవెళ్ల పార్లమెంటు ప్రజలంతా బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి వెంటే ఉన్నారన్నారు ఆయన సతీమణి కొండా సంగీతారెడ్డి. సోమవారం ఆమె మహేశ్వరం నియోజకవర్గం లోని అమీర్ పేట్, మాణిక్యమ్మ గూడా, కేకే బస్తి, సుబాన్ పూర్ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా సంగీతా రెడ్డి మాట్లాడుతూ దేశంలో మరోసారి నరేంద్ర మోడీ నాయకత్వం లోని భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించ బోతున్నదని ధీమా వ్యక్తం చేశారు. మోడీ సర్కార్ అందిస్తున్న సంక్షేమ పథకాలు చేవెళ్ల ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయని వారంతా మరోసారి మోదీని ప్రధాని చేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి నాయకత్వం పట్ల, ప్రజాసేవపై ఆయనకున్న శ్రద్ధ ఆసక్తులు ప్రజలందరినీ విశేషంగా ఆదరించాయని అన్నారు. మే 13న జరగనున్న పోలింగ్లో ప్రజలంతా స్వచ్ఛందంగా తరలి వచ్చి భారీ మెజార్టీతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలిపించాలని సంగీతారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు, బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అనుచరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రచారంలో దూసుకెళ్తున్న డిప్యూటీ మేయర్ దంపతులు

**హైదరాబాద్, మే 6 (జనంసాక్షి) :** పార్లమెంట్ ఎలక్షన్స్ నేపథ్యంలో ప్రతీ గడప గడపకు ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రోజు తార్నాక డివిజన్‌లోని హనుమాన్ నగర్, సండే మార్కెట్, విజయ డైరీ, కేపాల్ లేన్, చింతల్ బస్తీ వీధుల్లో ప్రతీ ఇంటికి వెళ్లి కాంగ్రెస్ అభ్యర్థి దానంను గెలిపించాలని జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి దంపతులు అభ్యర్థించారు. తార్నాక సెయింట్ ఆన్స్ నుండి చౌరాస్తా వరకూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. దానం నాగేందర్ హస్తం గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని స్థానిక ఓటర్లను, వ్యాపారులను, ప్రజలను కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే 5 గ్యారంటీలు అమలు చేస్తుందన్నారు.








• మాణికేశ్వర్‌నగర్‌లో వీధివీధికీ తిరుగుతూ..

# కేటీఆర్ రోడ్ షో తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు

**రాజేంద్రనగర్, మే 6 (జనంసాక్షి) :** సోమవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్‌లో కేటీఆర్ రోడ్ షో సందర్భంగా సోమవారం మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభకళ్ళ ధనరాజ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు తరలి వెళ్లారు.



## చక్రస్నానంతో ముగిసిన శ్రీ చీర్యాల లక్ష్మీనృసింహ స్వామివారి

# షోడశ 16వవార్షిక బ్రహ్మోత్సవాలు

### ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ • స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు



**కీసర, మే 06 (జనంసాక్షి)**

స్వామి వారికి మహా పూర్ణాహుతి అనంతరం స్వామి వారి శతగటభిషేకానికి మహా కుంభాన్ని ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ చేతుల మీదుగా వెద పండితులకు అందజేశారు. పంచామృతాలు వివిధ రకాల జలాలుతో స్వామివారికి శతఘటభిషేకం ఘనంగా నిర్వహించి, అనంతరం సుదర్శన పెరమాల్‌కి చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు. యాదాద్రి ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య ఆలయ ఫౌండర్,చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ చేతుల మీదుగాకు స్వామివారి తీరు కల్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలోభక్తులు అధిక సంఖ్యలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం చూసేందుకు వివిధ ప్రాంతాల నుంచి భారీ ఎత్తున తరలివచ్చారు.

**స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు...**

తెలంగాణ రాష్ట్ర సినీ ఆటోగ్రఫీ, ఆర్‌అండ్‌బి శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ రిజిస్ట్రేషన్ల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిఠల్, తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క్ సతీమణి మల్లు నందిని, భువనగిరి ఎమ్మెల్యే కుంభమ అనిల్, రామగుండం ఎమ్మెల్యే మకన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మాజీ కలెక్టర్ ఎంవీ రెడ్డి, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు, నక్క ప్రభాకర్ గౌడ్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,





ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, మేడ్చల్ అసెంబ్లీ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మాజీ మంత్రి సినీ నటుడు బాబు మోహన్,కీసర మండల ఎంపిపి మల్లారపు ఇందిరా లక్ష్మీ నారాయణ, ధర్మకర్త శ్రీహరి, కౌన్సిలర్లు రమేష్ గౌడ్, శ్రీహరి గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ నాలుగు రోజులు శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కేర్ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం, సోలిస్ హాస్పిటల్ వారిచే ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు. ఈ బ్రహ్మోత్సవాలకు సహకరించిన పారిశుధ్య కార్మికులకు, సోలీస్ హాస్పిటల్ వారికి, కేర్ హాస్పిటల్ వారికి, పోలీస్ సిబ్బందికి, ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి ఆలయం ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీ నారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.







# మేడ్చల్ జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడిగా వెంకటగిరి ప్రసాద్

**శామీర్ పేట (జనం సాక్షి ) :** మేడ్చల్ జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడిగా బొద్దుల వెంకటగిరి ప్రసాద్ నియమితులయ్యారు. మూడు చింతలపల్లి మండలం ఉద్దేమర్రి గ్రామానికి చెందిన బొద్దుల వెంకటగిరి ప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని మేడ్చల్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు చిట్టిమిల్ల గణేష్ చేతుల మీదుగా సోమవారం వెంకటగిరి ప్రసాద్ కు అందజేశారు. మేడ్చల్ జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యాక్షుడిగా నియమితులైన వెంకట గిరి ప్రసాద్ ను చిట్టిమిల్ల గణేష్ అభినందించారు. సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం వెంకటగిరి ప్రసాద్ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడిగా తనను నియమించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పద్మశాలి సంఘం అభివృద్ధికి తన సాయశక్తులకు కృషి చేస్తానని తెలిపారు. సంఘం సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేలా సంఘం తరపున



పోరాడుతానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రమాద హరి నారాయణ, జిల్లా కార్యదర్శులు సబ్బన్ రామకృష్ణ, కట్ట నర్సింగరావు, ముఖ్య సలహాదారులు కూరపాటి నాగేశ్వరరావు, పద్మశాలి సంఘం ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగ మైసమ్మ తల్లి జాతర



శామీర్ పేట (జనం సాక్షి ) : శ్రీ కట్ట మైసమ్మ తల్లి జాతరొత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. సోమవారం మండల కేంద్రం శామీర్ పేట పెద్ద చెరువు వద్ద శ్రీ కట్ట మైసమ్మ తల్లి జాతర భక్తుల కోలాహలం మధ్య కన్నుల పండుగ నిర్వ హించారు. ఉదయం నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం భవిష్య వాణి వినిపించారు. అనంతరం పోత రాజు నృత్యాలు చేస్తూ వీరంగం చేశారు. సాయంత్రం సర్వ గంప నిర్వహించారు. అనంతరం గంగాతప్ప చెరువులో వదిలారు. వివిధ పార్టీల నాయకులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ తరపున ప్రత్యేక ఏర్పాట్లను చేపట్టారు. మండలంలోని వివిధ గ్రామాల భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. శామీర్ పేట గ్రామం నుంచి యువకులు అమ్మవారికి తొట్టె లను బ్యాండ్ మేళాలు, డిజె సప్పులతో నృత్యాలు చేస్తూ ఊరేగించి కట్ట మైసమ్మ ఆలయంలో వద్ద అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ అశోక్, కోశాధికారి వెంకటేష్, కమిటీ సభ్యులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# మూడవసారి కూడా చేవెళ్ల పార్లమెంట్ స్థానం బీఆరెస్ దే

### చేవెళ్ల మండల బీఆరెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎన్ రామగౌడ్...

చేవెళ్ల, మే 06(జనంసాక్షి) చేవెళ్ల పార్లమెంట్ స్థానం మూడవసారి కూడా బీఆరెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని చేవెళ్ల మండల బీఆరెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎన్ రామగౌడ్ ధీమా వ్యక్తంచేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ...కాంగ్రెస్, బీజేపీ నేతలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా చేవెళ్ల పార్లమెంట్ బీఆరెస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజారిటీతో గెలిచి చరిత్ర సృష్టిస్తారని తెలిపారు. గత పదేళ్ళ కాలములో చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బీఆరెస్ భారీ మెజారిటీతో గెలిచిన విషయాన్నీ గుర్తు చేశారు. ఈ సారి కూడా బీఅరెస్ హ్యాట్రిక్ గెలుపు ఖాయమని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలోనే ప్రజలకు మంచి జరుగుతుందని చెప్పారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఓట్లు అడగడానికి ప్రజల వద్దకు వెళుతుంటే ప్రజలు ఆ పార్టీలను తిరకరిస్తున్నారని అన్నారు. కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు తోనే చేవెళ్ల అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు.

# అభివృద్ధి పథంలో అమెరికన్ బ్రూ క్రాఫ్ట్స్

**ఖైరతాబాద్, 06 (జనం సాక్షి) :** అసాధారణమైన బ్రూలకు ప్రసిద్ధి చెందిన ప్రముఖ బ్రూయింగ్ కంపెనీ అమెరికన్ బ్రూ క్రాఫ్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఏబిసి ఎల్), భారతదేశంలోని ఒడిశాలో ఉన్న డెంజాంగ్ బ్రూవరీని ఇటీవల కొనుగోలు చేసినట్లు అమెరికన్ బ్రూ క్రాఫ్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూ టివ్ ఆఫీసర్ నాగేంద్ర తాయీ సోమవారం నగరం లో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఏబిసిఎల్ ఈ బ్రూవరీ కొనుగోలు, పునరుద్ధరణ కోసం రూ. 80 కోట్లు కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టాలని భావిస్తోందన్నారు. ఈ బ్రూవరీకి నెలకు 2 లక్షల కేసుల కంటే ఎక్కువ బీరును ఉత్పత్తి చేయగలదని, అవార్డు గెలుచుకున్న ఫ్లయింగ్ మంకీ, బ్లాక్‌బస్టర్ మరియు కర్జురా శ్రేణి బీర్‌ల బ్రూవర్‌గా ఖ్యాతి గడించిన అమెరికన్ బ్రూ క్రాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క యాజమాన్య సామర్థ్యంను నెలకు 8 లక్షల కేసుల కు ఇది పెంచుతుందన్నారు. ఈ వ్యూహాత్మక చర్య ఏబిసిఎల్ కు ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందన్నారు. దీనితో పాటుగా తూర్పు, ఈశాన్య భారతదేశంలో తమ కార్యకలాపాలను విస్తరించడానికి తోడ్పడుతుందన్నారు. దేశవ్యా ప్తంగా బీర్ ప్రేమికులకు అధిక-నాణ్యత కలిగిన క్రాఫ్ట్ బీర్‌లను అందించడంలో దాని నిబద్ధతను మరింత పటిష్టం చేస్తుందన్నారు.

# ఎంపీగా గెలిపించండి.. మీలో ఒక్కడిగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా:

- మల్కాజిగిరి స్వతంత్ర అభ్యర్థి వైష్ణవి ప్రసాద్
- తనకు ప్రజలే హైకమండ్



**ఎల్బీనగర్, మే 6 (జనం సాక్షి) :** తనకు ఎలాంటి హై కమాండ్ నాయకులు లేరని ప్రజలే తనకు హైకమాండ్ అని, తనను మల్కాజిగిరి ఎంపీగా గెలిపిస్తే మీలో ఒక్కడిగా ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మల్కాజిగిరి స్వతంత్ర అభ్యర్థి పెండ్యాల శేషసాయి వరప్రసాద్ (వైష్ణవీ ప్రసాద్) అన్నారు. సోమవారం ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని కొత్తపేట డివిజన్ మోహనగర్ లోని శ్రీబాలాజీ నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వైష్ణవీ ప్రసాద్ కు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైష్ణవీ ప్రసాద్కు కాలనీ వాసులు ఘనస్వాగతం పలికారు. ఆనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక కాలనీ వాసుల సహకారంతో పార్లమెంట్ ఎన్నికలో పోటి చేసే స్థాయికి ఎదిగానని తెలిపారు. మన పరిధిలో ప్రజా ప్రతినిధులు గెలిచిన నాయకుల వద్దకు వెళితే సమస్యల చెప్పుకునే సమయం కూడా ఇవ్వడం లేదని అన్నారు. కోసం వారి వద్ద వెళితే కనీసం మనల్నీ పట్టించుకోవడం లేదని అన్నారు. మీ నిత్యం అందుబాటులో ఉండే.. మీదగ్గర ఉండే తనను ఎంపీ గెలిపిస్తే నిరంతరం మీలో ఒక్కడిగా ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ప్రజా సంకల్పంతో మాల్కాజిగిరిని అభివృద్ధి పథంలో ముందు ఉంచే అందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రతి ఇంటికీ సంక్షేమం, పేదల కోసం, ప్రగతి కోసం పనిచేస్తానని ఆయన తెలిపారు. బ్రహ్మశ్రీ సుభాష్ పత్రిక ఆశీస్సులతో పిరమిడ్ పార్టీ బలపరచిన తన పూట్ గుర్తు ఓటు వేసి గెలిపించాలని కోరాడు. ఈసందర్భంగా శ్రీ బాలాజీ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ వైష్ణవీ ప్రసాద్ కాలనీ వచ్చి దగ్గర నుండి కాలనీ అభివృద్ధి కోసం ఎంతో నిధులు కేటాయన్నారు.

# కొండా ప్రచారంలో జోరు



**శంకర్పల్లి మే 05 (జనం సాక్షి) :** పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండలంలో బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం ఆధ్వర్యంలో సోమవారం బీడీఎల్ చౌరస్తా నుండి శంకర్పల్లి వీధుల గుండా ప్రధాన కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాల నుండి ఎన్నడూ లేని విధంగా స్వచ్ఛందంగా పార్టీలోకి చేరి నరేంద్ర మోడీ నాయకత్వానికి నడుము కట్టిన ప్రతి కార్యకర్తకి నాయకులకి అభినందనలు తెలియజేశారు. చేరికలలో భాగంగా కొత్తపల్లి మాజీ సర్పంచ్, ప్రస్తుత ఎంపీటీసీ శోభ సుధాకర్ రెడ్డి, ప్రొద్దుటూరు మాజీ సర్పంచ్ నరసింహ రెడ్డి, మహారాజ్పేట్ మరియు తదితర గ్రామాల నుండి సుమారుగా 500 మంది పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. మరియు శంకర్ పల్లి లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీలో పూర్తిగా అవకతవకలు జరిగాయని స్థానికులకు ఇల్లు పంపిణీ చేయకుండా స్థానికేతరులకు ఇల్లు ఎలా ఇస్తారని గత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పథకాలు అంటూ ప్రజలను ప్రలోభ పెట్టి ప్రతి తెలంగాణ బిడ్డపై లక్ష రూపాయల వరకు అప్పు చేసిందని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి ఆరు గ్యారంటీ అమలులో పూర్తిగా విఫలమైందని మరియు డిసెంబర్ 9న రెండు లక్షల రుణమాఫీ చేస్తా అని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఆగస్టు 15 అని కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్కు ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారనిఅన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ నాయకుడు ఎంపీ రంజిత్ రెడ్డిని గెలిపిద్దాం



**రాజేంద్రనగర్ మే 06(జనం సాక్షి)** చేవెళ్ల పార్లమెంట్ పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే నిస్వార్ధ ప్రజా నాయకుడు ఎంపీ రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కూరని బాల్రాజ్ అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ గ్రామంలోని,ఎల్బి శాస్త్రి కాలని, టీచర్స్,కాలని, కిష్టమ్మ గుట్ట వీకర్ సెక్షన్ ల్లలో ఆయన స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు గ్రామంలోని ఇంటి ఇంటికి ఎన్నికల నమూనా బ్యాలెట్ ను చూపుతూ చేతి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. దేశ ప్రజాస్వామ్య,రాజ్యాంగ పరిరక్షణకు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు న్యాయం చేసేందుకు కట్టుబడి ఉందని, అందుకోసం హస్తం గుర్తుపై ఓటు వేసి చేవెళ్ళ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని గెలిపించాలని కోరారు. రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి, బుద్వేల్ గ్రామ ప్రెసిడెంట్ కోరని శ్యామ్, కే.నరేందర్ పి.శ్రీధర్, సి.హెచ్.అమర్నాథ్, కృష్ణ, నాగరాజు,టి. అనంత,కోరని సదానంద్ ,కోరని కుమార్,మంద హరి కుమార్,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలూరులో బిజెపి కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కే.ఎస్.రత్నం

### బిజెపిలో చేరిన మైనార్టీ యువకులు ఎండి వాహిద్, ఎండి ఇర్ఫాన్



చేవెళ్ల,మే 06 (జనంసాక్షి) చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలో సోమవారం రాత్రి బిజెపి గ్రామ కార్యాలయాన్ని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో కూడా బిజెపి పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. అనంతరం ఆయన సమక్షంలో మైనార్టీ యువకులు ఎండి వహీద్, ఎండి ఇర్ఫాన్ బిజెపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి శక్తి కేంద్రం ఇంచార్జ్ కుమ్మరి కృష్ణ, బిజెపి గ్రామ నాయకులు తీగ మల్లారెడ్డి, సుదర్శన్,కొండకళ్ళ ఆంజనేయులు, కౌలంపేట్ శేఖర్ గౌడ్, సారా వెంకటేష్, కొండకళ్ళ కృష్ణ, కొండకళ్ళ రాములు, కే. కృష్ణ, భాస్కర్, శ్రీను, మాణిక్యం, రాములు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ నియోజకవర్గంలో ఖాళీ అవుతున్న కారు పార్టీ





- **చేతిలో చేయి కలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు**

**వికారాబాద్ రూరల్ మే 6 :** బిఆర్ఎస్ పార్టీ రాను రాను వికారాబాద్ నియోజకవర్గంలో కాళీ అవుతున్నది. లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ వికారాబాద్ నియోజకవర్గంలోని కోట్ పల్లి,బంట్వరం, వికారాబాద్ మండలాల్లోని బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కారు దిగి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వికారాబాద్ మండలం సిద్ధలూరు గ్రామ ఎంపీటీసీ గౌస్ఉద్దీన్, విలేజ్ పార్టీ ప్రెసిడెంట్ గౌస్ఉద్దీన్, రైతుబంధు గ్రామ ప్రెసిడెంట్ హరి మోహన్ రెడ్డి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ దుర్గయ్య, మైనారిటీ ప్రెసిడెంట్ చోటే మియాలు, మైలార్ దేవరాపల్లి నుండి కుమార్, బంట్వరం మండలం యాచారం గ్రామ సర్పంచ్ బలవంత రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీశైలం, నాయకులు నారాయణ రెడ్డి రామ్ రెడ్డిలు, కోటిపల్లి మండలం బీరోలు గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తలు నరసింహులు సంగయ్య యూసుఫ్, అక్బర్, మానేయ మహేందర్ రాజులు బీఆర్ఎస్ పార్టీనుండి వికారాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులు రచన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు కార్యకర్తలకు ప్రసాద్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబా ద్ మండల అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి బంటారం మండలం పార్టీ అధ్యక్షులు వెంకటేశం జిల్లామైనారిటీ అధ్యక్షులు అయూబ్ అన్సారీ సీనియర్ నాయకులు మైపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ అంటే నమ్మకం, బీఆర్ఎస్ అంటే అభివృద్ధి, సంక్షేమం

- **9వ వార్డ్‌లో గడప గడపకు బీఆర్ఎస్ ప్రచారం**
- **బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు**



**తాండూరు మే 6(జనంసాక్షి) :** ప్రజలకు కేసీఆర్ అంటే నమ్మకం అని బిఆర్ఎస్ పార్టీ తోనే అబివృద్ధి సాద్యమని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్బంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా 9వ వార్డ్ సాయిపూర్ లో బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించరు.ఈ సందర్బంగా ఇంటింటికి తిరుగుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత 420 హామీలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి జ్ఞానేశ్వర్‌ని భారీ మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డుఎ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న చిన్ననాటి బాల్యమిత్రులు

**ఇబ్రహీంపట్నం,మే 6 (జనం సాక్షి ) :**బాల్య మిత్రులకు గ్రామీణ ప్రాంతంలో ఎనలేని ప్రేమ అభిమానం ఉంటాయని అనడానికి నిదర్శనంగా మండల పరిధిలోని నస్దిక్ సింగారం గ్రామంలో చిన్ననాటి బాల్యమిత్రుడు ఆపదలో ఉన్నాడని ఆయనకు రెండో పాడి ఆవులను అందజేసిన స్నేహితులు. నస్దిక్ సింగారం గ్రామానికి చెందిన నిరుపేద రైతు నర్సిరెడ్డికి సంబంధించిన రెండు పాడి ఆవులు గత వారంలో పిడుగుపాటుకు మృతి చెందావి. జీవనాధారమైన రెండు పాడి ఆవు మృతి చెందడంతో ఆయనకు దిక్కుతోచని స్థితి పరిస్థితి ఏర్పడింది. గ్రామంలో అందరూ అయ్యో పాపం అన్నారు తప్ప ఎవరు సహాయం అందించలేకపోయారు. ప్రభుత్వం కూడా వారికి ఏలాంటి సహకారం అందించలేదు. లక్ష రూపాయల విలువచేసే రెండు పాడి ఆవు కొనుగోలు చేసే అందజేయడంతో జీవనోపాధి కలుగుతుందని భరోసా ఆయన కలిగిందని పేర్కొన్నారు. బాల్యమిత్రులు జయేంద్ర రెడ్డి ,శేఖర్ రెడ్డి , సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ విజయ్ కుమార్, కృష్ణయ్య తదితరులు సహాయ సహకారాలు అందజేశారు.

## బిఆర్ఎస్‌తోనే సంక్షేమ పథకాలు సాద్యం

### జడ్పీటీసీ ప్రమోదిని దేవి

**తాండూరు మే 6(జనంసాక్షి) :**
బిఆర్ఎస్ పార్టీ తోనే సంక్షేమ పథకాలు సాద్యమని జడ్పీటీసీ ప్రమోదిని దేవి పేర్కొన్నారు. సోమవారం తాండూరు మున్సిపల్ పరిధిలో స్థానిక కౌన్సిలర్లు మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి జడ్పీటీసీ ప్రమోదిని ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ దీపా నర్సింలు, మార్కెట్ కమిటీ చైర్మన్ వీణా శ్రీనివాస్ చారి తో కలిసి ఇంటి ఇంటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా భద్రేశ్వర ఆలయంలో కౌన్సిలరలతో కలిసి ప్రమోదిని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీతో గెలవాలని ఆ భద్రేశ్వరున్ని కోరుకునట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ శోభారాణి, కౌన్సిలర్లు మంకాల్ రాఘవేందర్, శ్రీనివాస్ రెడ్డి, సంగీత ఠాకూర్, సింధుజా గౌడ్, నాయకులు శకుంతల, అనురాధ, ఎర్రం శ్రీధర్, గుండప్ప, చంటి యాదవ్ తదితరులు ఉన్నారు.

# ఎల్బీనగర్లో కాంగ్రెస్ ముఖ్య నేతలతో సమీక్షా సమావేశం

- **మార్గ నిర్దేశం చేసిన ఎన్నికల ఇంచార్జ్ , లోక్ సభ సభ్యురాలు జ్యోతిమణి**



**ఎల్బీనగర్ మే 6 (జనం సాక్షి) :**
రాహుల్ గాంధీ ని ప్రధానిని చేయాలి అంటే కాంగ్రెస్ కార్యకర్తలు అంతా కష్టపడి పని చేయాలని, దక్షిణాది రాష్ట్రాల నుంచి మిత్రపక్షా లతో కాకుండా సొంతంగానే 60 స్థానాలు గెలుపొందాల్సిన అవసరం ఉందని మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి, లోక్ సభ సభ్యురాలు జ్యోతి మణి సెన్నిమలై పేర్కొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ముఖ్య నేతలు, డివిజన్ ఇన్చార్జులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ అడ్వైజరి కమిటీ ప్రతినిధులతో జ్యోతి మణి , టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్‌తో కలిసి సమీక్షా సమావేశాన్ని సోమవారం ఎల్బీనగర్ లోని పార్టీ కార్యాలయం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి మణి మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఐదు న్యాయ గ్యారెంటీలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అన్నారు. గ్యారెంటీ కార్డును ప్రతి ఇంటికి అందించి, తిరిగి రిసిప్టును తీసుకోవాలన్నారు.ప్రతి పోలింగ్ బూత్ కు ఐదుగురు మహిళలు, ఐదుగురు యువకులతో కమిటీ వేయాలన్నారు. మధు యస్కి గౌడ్ మాట్లాడుతూ..మల్కాజిగిరిలో కాంగ్రెస్ గెలవటం ఎంతో ప్రాధాన్యత తో కూడుకున్నదన్నారు. అందులో ఎల్బీనగర్ నుంచి భారీ మెజార్టీ అందించాల్సిన అవసరం ఉందన్నారు.

## మీ రాజకీయ స్వలాభం కోసం హిందూ దేవి దేవతలను కించపరుస్తూ మాట్లాడితే ఊరుకోం



**చేవెళ్ల, మే 06 (జనంసాక్షి)** మండల భజరంగ్ దళ్ ప్రముక్ పట్లోళ్ల ధనుష్ రెడ్డి మాట్లాడుతూ...ప్రస్తుతం దేశంలో జరుగుతున్న పార్లమెంట్ ఎలక్షన్ లో కొన్ని పార్టీలు పార్టీ నాయకులు హిందువులుపైన హిందూ దేవి దేవతలపై కించపరుస్తూ మాట్లాడితే సహించమన్నారు. మరియు మీ పార్టీల రాజకీయ స్వలాభాల కోసం మతాన్ని గాని దేవుళ్లను గాని కించపరచడం సరికాదు. అట్లాంటి వాళ్లకు హిందూ సమాజం తప్పనిసరిగా గుణపాఠం చెబుతుందని అని అన్నారు. అదేవిధంగా వెంటనే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని కోరారు.

## ప్రశాంత వాతావరణంలో ఓటును వినియోగించుకొండి

### జవహర్ నగర్ ఎస్ హెచ్ వో నాగరాజు



**జవహర్ నగర్, మే 6, జనం సాక్షి :** ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును ప్రజలు వినియోగించు కోవాలని, ఎవరైనా ప్రలోభాలకు గురిచేస్తే కఠిన తీసుకుంటామని జవహర్ నగర్ ఎస్ హెచ్ వో నాగరాజు హెచ్చరించారు. జవహర్ నగర్ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక ప్రాంతాల్లో సీఏపీఎఫ్, స్థానిక పోలీసులతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ అసాంఘిక శక్తులపై పోలీసుల నిఘా ఉందని, శాంతిమార్గమే ధర్మబద్ధమైందని అన్నారు. సాయిబాబా నగర్, వంపుగూడ, ఎల్లారెడ్డిగూడ, యాప్రాల్లో మహంకాళిటెంపుల్, ముత్తుస్వామికాలనీ, కవేలిలేన్ తదితర ప్రాంతాల్లో కవాతు చేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్సై ఇద్రీస్అలీ, ఎస్సై అనిల్ కుమార్ , అనిల్ కుమార్ రెడ్డి , పోలీసులు పాల్గొన్నారు.

## పింఛను కోసం వెళ్ళిన వృద్ధుడు అదృశ్యం



**జవహర్ నగర్, మే 6జనం సాక్షి :** పింఛను తీసుకోవడం కోసం ఇంటి నుంచి బటయకు వెళ్ళిన వృద్ధుడు అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దమ్మాయిగూడలో చోటుచేసుకుంది.ఎస్ హెచ్ వో నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం... దమ్మాయిగూడలోని సాయిబాబా నగర్లో బూస సునిల్, భార్య సుశీల, కుటుంబసభ్యులతో కలిసి నివాసముంటు న్నారు. బూస సునిల్ ఈ నెల 2న పింఛన్ తీసుకోవడానికి అని ఇంటి నుంచి బయటకు వెళ్ళి ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో సునిల్(62) ఆచూకి కోసం చుట్టుప్రక్కల, బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబ సభ్యులు పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గతంలో కూడా బయటకు వెళ్ళి తిరిగి వచ్చేవాడని, కానీ ఇంత వరకు రాకపోవడంతో ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజల చూపు... బీఆర్ఎస్ వైపు

### ఉషారుగా నేతలు... ఊపందుకున్న బీఆర్ఎస్ ప్రచారం



**జవహర్ నగర్, మే 6, జనం సాక్షి :**
ప్రజల చూపు బీఆర్ఎస్ వైపు ఉందని, గతంలో బీఆర్ఎస్ తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను ప్రజలు మరువలేదని, మల్కాజిగిరిలో రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు పక్కాఅని మాజీ మేయర్ మేకల కావ్య అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపును కోరుతూ సోమవారం మాజీ మేయర్ మేకల కావ్య ఆధ్వర్యంలో జవహర్ నగర్ లోని పలు డివిజన్లలో ఇంటింటా ప్రచార కార్యక్రమం. ఈ కార్యక్రమంలో నాయకులు నాగభూష ణం, స్వప్న, కాలనీవాసులు పాల్గొన్నా రు. కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమ అభివృద్ధి పథకాలు సాధ్యం.

## కాంగ్రెస్ హయాంలో మహిళలకు పెద్దపీట

### మాజీ కౌన్సిలర్ పరిమళ రవీందర్

తాండూరు మే 6(జనంసాక్షి)
కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమ అభివృద్ధి పథకాలుసాధ్యమవుతాయని మాజీ కౌన్సిలర్ పరిమళ రవీందర్ పేర్కొన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం 23వ వార్డులో మాజీ కౌన్సిలర్ పరిమళ రవీందర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ పరిమళ రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందని గుర్తు చేశారు.పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి అధిక మెజార్టీతో గెలిపించుకుం దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు భరత్ కుమార్ రెడ్డి ,సిద్దు, శివ, శ్రీనివాస్, మహిళా నాయకులు మాధవి, మంజుల, శ్రీదేవి తోపాటు వార్డు ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇవిఏంల కమిషనింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ సి.నారాయణ రెడ్డి





- **13న జరుగనున్న పోలింగ్ కోసం ఈవీఎంలను అన్ని విధాలుగా సిద్ధం చేయాలి**
- **తప్పిదాలకు తావులేకుండా కమిషనింగ్ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలి**

**కొడంగల్ మే06(జనం సాక్షి):**
వికారాబాద్ జిల్లా 72 కొడంగల్ నియోజకవర్గం 11- మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఏర్పాటు చేసిన ఇవిఏంల కమిషనింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సోమవారం పార్లమెంటు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గనికి సంబంధించి ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో ఏర్పాటు చేసిన కమిషనింగ్ కేంద్రంను కలెక్టర్ సందర్శించారు. మహబూబ్ నగర్ పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గంకు సంబంధించి ఇవిఏం స్ట్రాంగ్ రూమ్ సెంటర్ లో చేపట్టిన కమిషనింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలన జరిపారు.క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి అధికారులకు సూచనలు చేశారు. బ్యాలెట్ యూనిట్లు, వివి.ప్యాట్లలో బ్యాలెట్ పేపరు, అభ్యర్థులకు కేటాయించబడిన ఎన్నికల గుర్తులను అమరుస్తున్న తీరును పరిశీలించారు.ఈ నెల 13న జరుగనున్న పోలింగ్ కోసం ఈవీఎంలను అన్ని విధాలుగా సిద్ధం చేయాలని, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా కమిషనింగ్ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు . పోలింగ్ కేంద్రాల వారీగా కమిషనింగ్ పూర్తి చేయాలనీ సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు తు.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు.
అనంతరం అదే కళాశాల లో ఏర్పాటు చేసిన పేసిలిటేషన్ కేంద్రం లో జరుగుతున్న పోస్టల్ బ్యాలట్ కార్యక్రమాన్ని పరిశీలించారు.
అనంతరం ఓపిఓలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని పోలింగ్ కేంద్రం లో నిర్వహించాల్సిన విధులపై పలు సూచనలు చేశారు. పోలింగ్ రోజు ఉదయం 5.30 మాక్ పోల్ నిర్వహణ, పోలింగ్ మొదలు పెట్టడం, 17 సి, పి ఓ డైరీ రాయడం, పోలింగ్ ప్రాసెస్ పై పలు సూచనలు చేశారు. అదేవిదంగా 243,244 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అన్ని మౌలిక వసతులు ఉండేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఓటరు సమాచార స్లిప్పు పంపిణీపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి లింగ్యా నాయక్, తహసీల్దార్ విజయకుమార్, ఏంఆర్ఓ లు శ్రీనివాస్, దానయ్య పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి పద్మావతి,ఎలక్షన్ డ్యూటీ తాహసిల్దార్ సురేష్ కుమార్, రెవెన్యూ సిబ్బంది, సంబంధిత అధికారులు ఉన్నారు.





# అమిత్ షా మార్ఫింగ్ వీడియో

## 27మందిపై కేసులు పెట్టామన్న సిపి

హైదరాబాద్,మే6 (జనం సాక్షి) కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వీడియో మార్ఫింగ్‌పై హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. ఫేక్ వీడియోకు సంబంధించి సోషల్ మీడియాలో సర్కులేషన్‌పై అందిన ఫిర్యాదు నేపథ్యంలో మొత్తం 27 కేసులు నమోదు చేసినట్లు తెలపారు. ఈ కేసులో ఐదుగురిని అరెస్ట్ చేసామని... వారు కండిషన్ బెయిల్‌పై బయటకు వచ్చినట్లు చెప్పారు. వాళ్ళ దగ్గర నుంచి సెల్ ఫోన్స్, లాప్‌టాప్స్ సీజ్ చేశామన్నారు. ట్విట్టర్‌కు లెటర్ పెట్టి వివరాలు తెలుసుకున్నామని చెప్పారు. మొదట ఇక్కడ నుంచే స్టార్ట్ అయినట్లు వివరాలు వచ్చాయని.. దానిపై విచారణ చేస్తున్నామని తెలిపారు. ఇదే కేసులో ఢిల్లీ పోలీసులు తమను కలిశారని.. ఇక్కడ నమోదైన ఎఫ్ఐఆర్ డీటెయిల్స్ అడిగారన్నారు. వారికి కావలసిన వివరాలు అందించామని వెల్లడించారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు కొనసాగుతోందని సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే ఫోన్ ట్యాపింగ్ కేసుపై ఆయన మాట్లడుతూ.. కేసు దర్యాప్తులో ఉందని.. అన్ని వివరాలు వెల్లడిస్తామన్నారు. ప్రభాకర్ రావుకు రెడ్ కార్నర్ నోటీస్ ఇస్తామని చెప్పారు. అందుకు సంబంధించి లీగల్ ప్రొసీడింగ్స్ ఫాలో అవుతున్నామన్నారు. ఈ కేసులో నిందితులు ఎన్ని ఆధారాలు ధ్వంసం చేసినా.. తాము కష్టపడి ఆధారాలు సేకరించినట్లు తెలిపారు. ఈ కేసులో ఎవరి ప్రమేయం ఉన్నా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసు అధికారులు, నాయకులు చట్టానికి ఎవరైనా సమానమే అని సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# కాంగ్రెస్‌లో చేరిన బిజెపి కీలక నేత

## సిఎం రేవంత్ సమక్షంలో పార్టీలో చేరిన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి

హైదరాబాద్,మే6 (జనం సాక్షి) లోక్ సభ ఎన్నికలకు ముందు హుస్నాబాద్ నియోజకవర్గంలో బిజెపికి బిగ్ షాక్ తగిలింది. కీలక నేత బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి సోమవారం బిజెపి పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో చక్రవర్తి కాంగ్రెస్ పార్టీ జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఆయనకు హస్తం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పొన్నం ప్రభాకర్ పై పోటీ చేశారు. బండి సంజయ్ కి మంచి ఆప్తుడిగా బొమ్మ శ్రీరామ్ కు గుర్తింపు

# ప్రతాపం చూపిస్తున్న భానుడు

**హైదరాబాద్,**మే6 (జనం సాక్షి)
ఉభయ తెలుగు రాష్ట్రాల్లో భానుడు నిప్పులు కురిపిస్తోన్న వేళ హైదరాబాద్ వాతావరణ శాఖ ప్రజలకు కూల్ న్యూస్ అందించింది. రాగల 5 రోజుల్లో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వెల్లడించిన అధికారులు.. ఈ మేరకు ఆయా జిల్లాకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. అలాగే, కొన్ని జిల్లాల్లో వడగాలులు కూడా కొనసాగే అవకాశాలున్నాయని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అటు, ఆదివారం ములుగు జిల్లా భారీ వర్షంతో ప్రజలు ఎండ వేడిమి నుంచి కాస్త ఉపశమనం పొందారు. ఏటూరునాగారం మండల కేంద్రంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. కొన్నిచోట్ల గాలి వేగానికి ఇళ్ల పైకప్పులు ధ్వంసమయ్యాయి. ఆకస్మిక వర్షాలతో పలుచోట్ల పంటలు దెబ్బతిన్నాయి. ఆదివారం కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. సోమవారం భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, కొత్తగూడెం, నల్గొండ,



# మల్కాజ్గిరిలో రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించండి

## బిఆర్ఎస్ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి

**ఎల్బీనగర్, మే6 (జనం సాక్షి) :**
టిఆర్ఎస్ మల్కాజ్గిరి నియోజకవర్గం అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపించాలని చైతన్యపురి డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో కార్యకర్తలు తో కలిసి ఇంటింటికి తిరుగుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరిస్తూ కరపత్రాలను అందజేసి కారు గుర్తుకు ఓటు వేయాలని రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేదల కోసము కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఏ ప్రభుత్వము చేయని అభివృద్ధి కేసీఆర్ ప్రభుత్వము చేసిందని అన్నారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటున్న రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపిస్తే చైతన్యపురి డివిజన్ అభివృద్ధి చెందుతుందని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పవన్, కృష్ణ,శ్రీకాంత్, అర్చన, కవిత, రాజేశ్వరి, శారద, జ్యోతి తదితరులు పాల్గొనడం జరిగింది..

# చేవెళ్ల లో బడుగుల ఆశా జ్యోతి 'కాసాని' దే గెలుపు

## కో ఆప్షన్ సభ్యులు గుర్రం ప్రసన్న వెంకటరెడ్డి

మహేశ్వరం,మే6 (జనం సాక్షి)



చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు గా బడుగుల ఆశాజ్యోతి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని బడంగపెట్ నగర పాలక సంస్థ కో ఆప్షన్ సభ్యులు గుర్రం ప్రసన్న వెంకటరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్ల లో ప్రసన్నరెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి కాసాని మద్దతుగా ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ..బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు ఓటు వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమమే కాసానిని విజయం తీరాలకు తీసుకుపోతుందాని చెప్పారు. ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ముఖ్యంగా మహిళలు పూర్తిగా బిఆర్ఎస్ పార్టీకి పెద్ద ఎత్తున తమ మద్దతు పలుకుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ హామీని కూడా అమలు చేయడం లేదని మహిళలు మండిపడుతున్నారని, కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు తమ ఓటుతో మహిళలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని ప్రసన్నరెడ్డి హెచ్చరించారు.ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు పెద్ద ఎత్తున తమ మద్దతు తెలుపుతున్నారని, కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజారిటీతో గెలుస్తున్నారని అన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం తపించే కెసిఆర్ బలపర్చిన కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించాలని ప్రసన్నరెడ్డి ఓటర్లను కోరారు.

# దమ్ముంటే ప్రజ్వల్ రేవణ్ణను పట్టుకోవాలి

## ఏ అధికారంతో ఢిల్లీ పోలీసులు ఇక్కడికి వచ్చారు

## కాంగ్రెస్ ఎంపి రేణుకాచౌదరి ఫైర్

హైదరాబాద్,మే6 (జనం సాక్షి):బీజేపీపై కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి ఫైర్ అయ్యారు. ఏ అధికారంతో ఢిల్లీ పోలీసులు తెలంగాణలో దిగారని ప్రశ్నించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ తడాఖా ఏంటో చూపిస్తామన్నారు. ఏ హక్కుతో గాంధీ భవన్ వచ్చి తమ వాళ్లపై కేసులు పెడుతున్నారని నిలదీశారు. బీజేపీ వాళ్ళకి దమ్ముంటే ప్రజ్వల్ రేవణ్ణను పట్టుకోవాలన్నారు. నీరవ్ మోదీ, చాక్సీ పారిపోయినట్టే రేవణ్ణ పారిపోయారని తెలిపారు. ప్రజ్వల్‌ను బలపరిస్తే తనను బలపర్చినట్టే అని మోదీ సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ నాయకులు ఇంత చేస్తుంటే ఎన్నికల అధికారులు సైలెంట్‌గా ఉంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రిజ్ భూషణ్ అన్ని అరాచకాలు చేస్తే మళ్ళీ టికెట్ ఇచ్చారన్నారు. దేశంలో ఉన్న ముస్లింలకు మోదీ ప్రధాని కాదా? అని ప్రశ్నించారు. చైనా మన గడప తొక్కి ఇంట్లో ఉంటే మోదీ మాట్లాడడం లేదన్నారు. దొంగ సర్టిఫికెట్లు పెట్టుకొని పార్లమెంట్‌కు వస్తున్నారన్నారు. జవాన్లు, రైతులు అనే రెండు పెద్ద సెక్యులర్ ఫోర్సెస్ దేశంలో ఉన్నాయన్నారు. 'పెద్ద ఛాతీ ఉండడం కాదు. దానిలో గుండె, మనసు కూడా ఉండాలి' అంటూ రేణుకా చౌదరి వ్యాఖ్యలు చేశారు.